## 4న ఉరుసు మహోత్సవాన్ని విజయవంతం చేయండి

రైల్వేకోడూరు,ఆగష్టు 31,ప్రభాతవార్త:
రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కుక్కల దొడ్డి సమీపంలో ఉన్న పీర్ ఎకా మిర్ హజరత్ సర్వరుద్దిన్ ఉరుసు ఉత్సవాన్ని ఈ నెల 4న నిర్వహిస్తున్నట్లు షేక్ అక్బర్ బాషా,కమిటీ మెంబర్స్ షేక్ జహంగీర్ భాష లు తెలిపారు.ఈ సందర్బంగా ఈ కార్యక్రమానికి వెంకటగిరి తిరుపతి,కడప.నందలూరు,చిట్వేలి తదితర ప్రాంతాల నుండి వందలాదిమంది పాల్గొంటారని వారు తెలిపారు.ముఖ్యంగా ఉమ్మడి జిల్లా సరిహద్దు ప్రాంతంలోని కుక్కల దొడ్డి నందు ఏర్పాటు పూర్తి చేశామని జహింగీర్ భాష తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు,ముస్లిం మత పెద్దలు పాల్గొంటారని వారు వివరించారు.

## మత్యుంజయ నవగ్రహశనీశ్వర మూలమంత్ర హోమం



పీలేరు, ఆగస్టు 31 ప్రభాతవార్త॰
నియోజకవర్గంలోని వాల్మీకిపురం కోనేటి వీధిలో శివాలయం నందు శనివారం శనిత్రయోదశి శుభ సందర్భంగా నవగ్రహ మూల విగ్రహములకు తైలాభిషేకం ప్రత్యేకంగా ఉన్నటువంటి శనేశ్వరస్వామికి పంచామత తైలాభిషేకం విశేషంగా మహా మత్యుంజయ నవగ్రహ శనీశ్వర మూల మంత్ర హోమం మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఈహోమం నందు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వారికి ఆలయ అర్చకు లు గోనవరం శీనాస్వామి తీర్థ ప్రసాదాలు వినియోగంతో పాటు ఆశీర్వదించారు.

## అర్హులైన పెన్షన్‌దారులకు ఇంటి వద్దకే పెన్షన్ అందజేత



పీలేరు, ఆగస్టు 31 ప్రభాతవార్త॰
రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ పరిధిలోని అర్హులైన వారందరికి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సెప్టెంబరు 01న ఆదివారం కావడంతో ఒక్క రోజు ముందే ఉదయం 6గంటల నుంచి పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో పట్టణ అధ్యక్షులు దళవాయి సురేష్‌కుమార్‌రెడ్డి(కంచిసూరి) ఆధ్వర్యంలో అర్హులైన వద్దులు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అందరికి పెన్షన్ అందజేయడం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పలు అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో చెన్నారెడ్డి కాలనీ హరి, కాలేషా, వాసు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని అక్రమ కట్టడాలపై మాలమహానాడు సభ్యులు వినతి



పీలేరు,ఆగస్టు 31 ప్రభాతవార్త॰
స్థానిక మేజర్ పంచాయతీ పట్టణంలో శరవేగంగా అభివద్ధి పథంలో పరుగులు పెడుగున్న నేపథ్యంలో పట్టణంలో అక్రమ కట్టడాలకు అడ్డాగా మారడంతో కనుమరుగవుతున్న పంచాయతీ మురుగునీటి కాలువలు, భూకబ్బాలకు కాదేది అనర్హం అన్న రీతిలో పంచాయతీ మురుగుదొడ్లు స్థలాలు కబ్జా చేయడంపై పంచాయతీ కార్యనిర్వహణ అదికారి గురుమోహన్‌కు మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్‌కుమార్ మాల వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ కార్యనిర్వహణ అధికారి స్పందిస్తూ ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి త్వరితగతిన చర్యలు చేపడుతామని తెలిపారు. ఈసందర్బంగా ధరణ్‌కుమార్‌మాట్లాడుతూ పట్టణం ఎల్‌బీయస్ రోడ్డు నుంచి లక్ష్మీపురం, అజంతా టాకీస్, పటేల్‌వీధి, సుందరరాజుల వీధి, తదితర ప్రాంతాలకు వెళ్ల దారిని ఆక్రమించి అక్రమ కట్టడాల నిర్మాణాల వల్ల నిత్యం రద్దీగా ఉండే దారిని ఆక్రమించి ప్రభుత్వ నియమాలకు విరుద్దంగా అక్రమ కట్టడాలు నిర్వహించడం జరిగింది. ఉదయం, సాయంత్రం అదే ప్రాంతంలో ఉన్న నారాయణ, శ్రీచైతన్య, ప్రయివేటు పాఠశాలలకు వెళ్లే బస్సులు ఎన్నో వ్యయ ప్రయాసాలకు గురై వెళ్లే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. సుమారు 10వేల జనాభా కలిగిన ప్రాంతాలకు ముఖ ద్వారమైన రోడ్డు ఆక్రమణకు గురై అక్రమ కట్టడాలకు నిలయంగా మారింది. పంచాయతీ మురుగునీటి కాలువలు సైతం కనుమరుగయ్యే పరిస్తితి నెలకొంది. గతంలో పంచాయతీ వారు ప్రాంతాల వారిగా బండ్లవంక, ప్రకాశం రోడ్డు, కటువకాలువ వీధి, మసీదు వీధి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించారు. కాలక్రమేన పట్టణం అభివద్ధి చెందడంతో ఆయా ప్రాంతాల ప్రజలు మరుగుదొడ్లు వినియోగించకపోవడంతో అవి శిథిలావస్థకు చేరగా భూకబ్జాలకు నిలయమైన పట్టణంలో మరుగుదొడ్ల స్థలాలను సైతం కబ్జా చేసి లక్షల విలువ గల పంచాయతీ స్థలాలు కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతి వీధిలోని మురుగునీటి కాలువల పరిస్థితిని , కబ్జాకు గురైన పంచాయతీ మరుగుదొడ్ల స్థలాలను పరిశీలించి విచారించి పంచాయతీ ఆస్తులను కాపాడాలని కోరగా ఈసందర్భంగా పంచాయతీ ఈఓ గురుమోహన్ స్పందిస్తూ సమస్యలను పై అధికారులకు తెలిపి త్వరితగతిన చర్యలు చేపడుతామని తెలిపారు.

## మైదుకూరు, ప్రొద్దుటూరులో కుంభ వృష్టి



రాజంపేట అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:
బంగాళఖాతంలో అల్పపీడనం ప్రభావంతో కడప జిల్లాలో భారీ వర్షం కురిసింది. పలు మండలాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ప్రొద్దుటూరు, మైదుకూరు పట్టణాల్లో కుంభవృష్టిగా వర్షం కురిసింది. ప్రొద్దుటూరులో రహదారులు జలమయం అయ్యాయి. పలుచోట్ల భారీ వృక్షాలు నేల కూలాయి. మైదుకూరులో 97మిల్లీమీటరు, ప్రొద్దుటూరు 93, ఖాజీపేట 81.4, చాపాడు 75.2, జమ్మలమగుగు 65.2, యర్రగుంట్ల 52.6, దువ్వూరు 43.4, రాజుపాళెం 36.8, కమళాపురం 62.4, చెన్నూరు 63.8, వల్లూరు 52.4, సిద్దవటం 31.4, పెండ్లిమర్రి 45.2, కాశినాయన 28.2, కలసపాడు 30.4, మైలవరం 35.4, కొండాపురం 22.2, పోరొఉమామిళ్ల 21.2, ముద్దనూరు 21.6, వీరపునాయిని పల్లె 35, తొండూరు 28.6 మిల్లిమీటర్ల వర్శపాతం నమైదం. మిగతా అన్ని మండలాల్లో కూడ 10 నుంచి 18మిల్లీమీటర్ల వరకు వర్శపాతం నమోదైంది.

**అన్నమయ్య జిల్లాలో**
అన్నమయ్య జిల్లాలో కూడ ఒక మోస్తారు వర్శపాతం నమోదైంది. టి.సుండుపల్లె మండలంలో 48.2 మిల్లీమీటర్లు, లక్కిరెడ్డిపల్లె 32, రామాపురం 30,వీరబల్లె 36.2, పీలేరు 20, కంభంవారిపల్లె 19, పెద్దమండ్యెం 18.4, సంబేపల్లె 15.4, పెనగలూరు 17.2మిల్లీమీటర్ల వర్శపాతం నమోదైంది.

## ఉపాధ్యాయురాలి యర్రగుంట్ల బదిలీ నిలిపివేయాలి

కొండాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త ॰
కొండాపురం మండలంలోని దత్తాపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న పద్మావతిని ఇటీవల యర్రగుంట్ల జడ్పీ హైస్కూల్‌కు బదిలీ చేశారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు బైఠాయించారు. ఉపాధ్యాయురాలిని ఇక్కడే ఉన్న జడ్పీ హైస్కూల్‌కు మార్చాలని డిమాండ్‌చేశారు. మండల విద్యాశాఖ అధికారిణిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

## తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా శిక్షించాలి

ఎమ్మెల్యే వరద




ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:
తనపై అలాగే తన కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేసే ముందు వైసీపీ నాయకులు ఆధారాలతో ముందుకు రావాలని, మట్కా, అక్రమ ఇసుక రవాణా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ స్థావరాలపై ఉక్కుపాదం మోపమని తానే స్వయంగా పోలీసులను కోరినట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వెల్లడించారు. ఈ సంధర్భంగా శనివారం నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆయన బావమరిది పాతకోట బంగారు మునిరెడ్డి స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్ నందు ఎన్‌విఆర్‌ఆర్ అనే స్టిక్కర్ గల టిప్పర్లు పట్టుబడగా అవి తననేనని తనపేరుపై ఉన్నవరి అసత్య ఆరోపణలు ప్రజలోకి జొప్పించే ప్రయత్నం చేశారని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని టిప్పర్లు కమళాపురం మండలానికి చెందిన ఓ వ్యక్తివి అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రోజుకో తప్పు చేస్తూ, 2024 ఎన్నికలలో వైసిపి 11సీట్లకు పరిమితమైందని, అలాంటి తప్పులు తాము చేస్తే ఇదే పరిస్థితి తమకు పునరావృతం అవుతుందని తెలుసును కాబట్టి ఎలాంటి అవినీతికి తావివ్వకుండా సుపరిపాలన అందించే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు తాము అవినీతి రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగానే కడప జిల్లాకు నిజాయితీ గల ఎస్పీని ప్రభుత్వం నియమించి ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు ఇక్కడ జరగకుండా పటిష్టంగా పోలీస్ శాఖ విధులు నిర్వహిస్తోందని కితాబిచ్చారు. ఈ నేపథ్యంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు జరగకూడదని, తప్పు ఎవరూ చేసిన శిక్షించాలని తానే స్వయంగా పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. తమ నాయకులు కూడ సక్రమమైన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ టిడిపి నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటిలోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా అద్దాలు అందజేస్తాం



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీనివాస్‌నగర్, శ్రీనివాస్‌నగర్‌లోని శ్రీ రమణ మహర్షి హైస్కూల్ నందు శనివారం సుమారు 395మంది పిల్లలు అందిరికి కంటి పరీక్షలు చేయగా 19మంది పిల్లలకు దృష్టిలోపం ఉన్నట్లు ఆరోగ్య సిబ్బంది గుర్తించారు. మైదుకూరు రోడ్డులోని కశెట్టి హైస్కూల్‌లో 149మంది పిల్లల అందరినీ పరీక్షించగా 19మందికి దృష్టి లోపము ఉన్నట్లు గుర్తించారు. ఇద్దరిని ఫండస్ పరీక్ష కోసం జిల్లా ఆసుపత్రికి వెల్లమని చెప్పారు. మిగిలిన అందరికి త్వరలో కంటి అద్దాలు ఉచితంగా ఇస్తామన్నారు. ఈ స్కూల్ హెల్త్ ప్రోగ్రాంను ఆఫ్తాలమిక్ అధికారి కేజే రఘురామిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శోభారాణి, వరలక్ష్మి, ఏఎన్ఎం జయలక్ష్మి, వెంకటలక్ష్మి, ఆశాలు శైలజ, హెడ్‌మాష్టర్ స్కూల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రక్తహీనత లేకుండా..



వర్షం సాక్షిగా వీలైనప్పుడల్లా వేడివేడి మొక్కజొన్న పొత్తును లాగిం చేస్తాం కదా.. ఏదో కాలక్షేపానికి తినడమే కాదు. ఇది ఆరోగ్యాని కీ ఎంతో మేలు చేస్తుంది. ఎలాగంటే..

✦ మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే రక్తహీనత సమస్య నుంచి రక్షిస్తుంది. రక్తాన్ని వృద్ధిచేస్తుంది.
✦ దీన్ని తరచూ తింటే పేగులకు బలం చేకూరుతుంది. ✦ మూత్రపిండాల సమస్యలను నివారించడానికి తోడ్పడుతుంది.✦. మూత్రపిండాల్లోని రాళ్లను కరిగించడానికీ సాయపడుతుంది.
✦ పక్క తడిపే అలవాటును మాన్పించాలంటే.. తరచూ దీన్ని పిల్లలకు తినిపించాలంటారు నిపుణులు.✦ ఇది మూత్రంలో మంటను తగ్గిస్తుంది.
✦ ఈ కాలంలో తరచూ వచ్చే జలుబూ, దగ్గుల నివారణకు ఉపయోగపడు.

## అంజన్న సన్నిధిలో అన్నదానం



వేంపల్లె, ఆగస్టు 31, ప్రభాతవార్త ॰
శ్రావణమాసం నాల్గో శనివారం సందర్భంగా గండి అంజన్న సన్నిధిలో వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్‌ఎండి షబ్బీర్, వేంపల్లె మండల కన్వీనరు రామమునిరెడ్డి, తదితరులు అన్నదానం చేశారు. దుగ్గన్నగారిపల్లె తెలుగు దేశం నాయకుడు పుల్లారెడ్డి, దక్కా శ్రీను, మారుతి, మల్లి, శివయ్య, శివ, మహమ్మద్, వేమకుమార్, రమేష్, మహబూబ్‌షరీఫ్, నాగభూషణం, భాస్కర్, యుగంధర్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన జయరామిరెడ్డి



పులివెందుల, ఆగస్టు 31, ప్రభాతవార్త ॰
పులివెందులలో సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్న జయరామిరెడ్డి శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆ శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై జయరామిరెడ్డి చేసిన సేవల గురించి ప్రసంగించారు.

## పింఛన్ల పంపిణీ చరిత్రలో రికార్డ్

జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు



రాజంపేట అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:
రాష్ట్ర పింఛన్ల పంపిణి చరిత్రలోనే నెలాఖరులోనే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, డయాలసిస్ పేషంట్లకు పింఛన్లు పంపిణీ చేయడం రికార్డు అని తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాజంపేట, నందలూరు మండలాల్లో ఆయన నాయకులతో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనీకతకు ఈ పింఛన్ల పంపిణీకి ముందస్తుగా చర్యలు చేపట్టి 31వ తేదినే పంపిణీ చేయడం అన్నారు. 1వ తేది సెలవు కావడం ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా అలాగే పేద పింఛన్‌దారులకు కూడ ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం పట్ల కొనిఆడారు. అలాగే అన్ని మండలాల్లో కూటమి నేతలు పోటీ పడి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజంపేటలో టిడిపి మహిళా మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, పార్టీ గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనర్సయ్య నాయుడు, మాజీ మండల కమిటి అధ్యక్షుడు బాసినేని వెంకటేశ్వర నాయుడు, బీజేపి అసెంబ్లీ ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, మాజీ ఆర్టీసి రీజనల్ చైర్మెన్ సుబ్బరాయుడు తదితరులు పింఛన్ల పంఇపణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీసు 30యాక్టుకు లోబడి నడుచుకోవాలి

పులివెందుల రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త ॰
పులివెందుల నియోజకవర్గంలో పోలీసు 30యాక్టుకు లోబడి అందరు నడుచుకోవాలని పులివెందుల డీఎస్పీ మురళి తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు మరి ఏ ఇతర అనధికార సమావేశాలకు అనుమతులు లేకుండా నిర్వహించకూడదన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సంప్రదాయ స్వీట్లతో నోళ్లు తీపి చేస్తూ..

**తినే పదార్థాల నుంచి తాగే పానీయాల దాకా.. ప్రస్తుతం మార్కెట్లో అన్నీ కల్తీ అవుతున్నాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు వీటిలో ప్రిజర్వేటివ్స్ కలపడం, కంటికి ఇంపుగా కనిపించేందుకు వీటి తయారీలో ఆర్టిఫిషియల్ రంగులు వాడ డం.. ఎక్కడ చూసినా ఇలాంటి పాశ్చాత్య పద్ధతులే దర్శన్‌మిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో భారతీయ ఆహార సంప్ర దాయాలకు విలువ నిస్తున్నారు బెంగళూరుకు చెందిన శ్వేతా రాజశేఖర్. కనుమరుగవుతోన్న ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్ని వెలికి తీసి.. ఆ సూత్రాలతో ఆరోగ్యకరమైన మిఠాయిల్ని తయారు చేస్తున్నారామె. పాశ్చాత్య పోకడలు రాజ్యమేలుతున్న తరుణం లోనూ సంప్రదాయ స్వీట్లతో భారతీయుల నోళ్లు తీపి చేస్తూ.. నాటి మధురిమల్ని అందిస్తున్నారు శ్వేత. మరి ఆమె సక్సెస్ గురించి తెలుసుకుందాం..**



**వ్యాపారమంటే ఇష్టం !....** నాకు ముందు నుంచీ వ్యాపారంలో స్థిరపడాలని కోరిక! పెళ్లయ్యాక ఇది మరింత బలపడింది. ఎందుకంటే నా భర్త విశ్వనాథ్ కూడా వ్యాపారవేత్తే! ప్రస్తుతం ఆయన ఇళ్ల నిర్మాణం, వ్యవసాయానికి సంబంధించిన వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మాకు అబ్బాయి పుట్టేదాకా ఉద్యోగంలో కొనసాగిన నేను.. ఆపై జాబ్ వదిలేసి కొన్నాళ్లు ఇంటికే పరిమితమయ్యా. నా కొడుకు కాస్త పెద్దయ్యాక మావారి వ్యాపారంలో చేరాను. ఈ క్రమంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయాలు, వ్యాపార మెలకువలు నేర్చుకున్నా. నేనే సొంతంగా వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచనకు వచ్చా. అది కూడా కనుమరుగవుతోన్న మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఉండాలనుకున్నా. అయితే ముందు నుంచీ నేను ఫుడ్ లవర్‌ని. అందులోనూ స్వీట్స్‌ని బాగా ఇష్టంగా తింటాను. 2020లో ఇండియా స్వీట్ హౌజ్ పేరుతో వ్యాపారం ప్రారంభించేలా చేసింది. అంటారు శ్వేత.

**అందుకే.. మా స్వీట్లు ప్రత్యేకం....** సాధారణంగా స్వీట్ల తయారీలో పాలు, వెన్న, నెయ్యి.. వంటి పదార్థాల్ని ఎక్కువగా వాడుతుంటారు. అయితే వీటిలోనూ మార్కెట్లో ఎక్కువగా కల్తీ ఉత్పత్తులే దొరుకుతున్నాయని గ్రహించిన శ్వేత.. అక్కడి నీలమంగళ అనే ప్రాంతంలో కర్మ ఫార్మ్స్ పేరుతో 20 ఎకరాల్లో ఓ వ్యవసాయ క్షేత్రాన్ని నడుపు తున్నారు. వివిధ రకాల మొక్కలు, చెట్లతో అలరాలే ఈ తోటలో పశుపోషణను ప్రధానంగా నిర్వహిస్తున్నారామె. మా ఫామ్‌లో దాదాపు 150 ఆవులున్నాయి. వీటి నుంచి తీసిన చిక్కటి పాలు. ఈ పాలతో తయారుచేసిన వెన్న, నెయ్యి.. వంటి స్వచ్ఛమైన పదార్థాల్ని మా స్వీట్ల తీయారీలో వాడుతున్నాం. అలాగే ఎక్కడా ప్రిజర్వేటివ్స్, ఆర్టిఫిషియల్ కలర్స్ ఉపయోగించకుండా.. సహజసిద్ధంగా, ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్లో వీటిని తయారు చేస్తున్నాం. అలాగే ఈ మిఠాయిల తయారీలో చక్కెరకు బదులు బెల్లాన్ని ఉపయోగిస్తున్నాం. ప్రస్తుతం మా వద్ద అంజీర్ బర్ఫీ, కాజూ బర్ఫీ, కాజూ కత్లి, డ్రైఫ్రూట్ లడ్డూ, కొబ్బరి బర్ఫీ, పదుల సంఖ్యలో బెంగాలీ స్వీట్లు, ఆయా రాష్ట్రలకు సంబంధించిన ప్రత్యేకమైన స్వీట్లు తయారుచేస్తున్నాం. అలగే స్నాక్స్, పానీయాలు, చాట్స్.. వంటివీ మా వద్ద దొరుకుతాయి. ఇక ఆయా కాలాల్లో దొరికే పండ్లతో నోరూరించే మిఠాయిలు, పానీయాలు, వినియోగ దారుల్ని ఆకట్టుకుంటాయి. అంటూ తన వ్యాపారం గురించి చెబుతున్నారీ బిజినెస్ లేడీ.

**ప్యాకింగూ సహజంగానే....** స్వీట్ల తయారీలోనే కాదు.. వాటిని వినియోగదారులకు అందించే ప్యాకేజింగ్ కోసం కూడా



సహజసిద్ధమైన పద్ధతుల్నే అనుసరిస్తున్నారు శ్వేత. ఈ క్రమంలో ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌ని అందిస్తూనే.. ఆ బాక్సుల్ని తిరిగి ఇతర అవసరాల కోసం ఉపయోగించు కోవచ్చుంటున్నారామె. నా వల్ల నా వ్యాపారం వల్ల పర్యా వరణానికి హాని కలగకూడదనేది నా సిద్ధాంతం. అందుకే స్వీట్ల ప్యాకేజింగ్‌కీ ఒకసారి వాడి పడేసేవి కాకుండా.. తిరిగి ఉపయోగించుకునే స్వీట్ బాక్సులు, కంటెయినర్స్‌నే వాడుతున్నా. అలాగే ఆయా సందర్భాల్ని బట్టి మా ప్యాకేజింగ్ కూడా విభిన్న శైలిలో ఉంటుంది. అందుకే స్వీట్ల రుచిలోనే కాదు.. ప్యాకేజింగ్ లోనూ మీ స్టైలే వేరు అంటుంటారు చాలామంది కస్టమర్లు. అంటూ చెప్పుకొచ్చారు శ్వేత.

**బ్యాలన్సింగ్.. తేలికే !...** తన వ్యాపారంతో నలుగురూ ఉపాధి పొందాలని కోరుకున్న శ్వేత. తన సంస్థలో ఎక్కువమంది మహిళల్ని పనిలో పెట్టుకున్నట్లు చెబుతున్నారు. నా చుట్టూ ఉండే మహిళలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో నా సంస్థలో మహిళల్నే ఎక్కువగా పనిలో పెట్టుకున్నా. ఇక చాలామంది మీరు ఇటు ఇంటిని, అటు బిజినెస్‌ను ఎలా బ్యాలన్స్ చేయగలుగుతున్నారు అని అడుగుతుంటారు. నా దృష్టిలో ఇది కష్టమనుకుంటే కష్టం. తేలిక అనుకుంటే తేలిక. సరైన ప్రణా ళిక, సమయపాలనతోనే ఈ రెండింటినీ బ్యాలన్స్ చేయగలుగు తున్నా. అలాగే మా వారి ప్రోత్సాహం కూడా నన్ను ముందుకు నడిపిస్తోంది. సవాళ్లు అనేవి ప్రతి రంగంలో సహజం. వాటిని అధిగమించి, సృజనాత్మకంగా ఆలోచించినప్పుడే ఉన్నత స్థితికి చేరుకోగలం.. అంటూ తన మాటలతో ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపుతున్నారీ మామ్ అంత్రప్రెన్యూర్. ప్రస్తుతం బెంగళూరు వ్యాప్తంగా 30కి పైగా స్టోర్స్‌ని ఏర్పాటుచేసిన శ్వేత.. త్వరలోనే ఇతర రాష్ట్రాలకూ తన వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెబుతున్నారు. ▫

### ప్రతి ఫించన్‌దారుని మోములో

# నవ్వు చూడాలన్నదే సీయం ధ్యేయం

**వీరబల్లి, ఆగష్టు 31, ప్రభాతవవార్త :**



రాష్ట్రంలోని ప్రతి ఫించన్ దారుడి మోములో నవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఉప ముఖ్యమంత్రి కొనిదల పవన్ కళ్యాణ్‌ల ధ్యేయం అని రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చొరవతో 1వ తేదీ ఆదివారం అని భివించి 31వ తేదీనే ఫించన్లు పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమమం మండల కేంద్రంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం, స్థానిక తెలుగుదేశం మండల నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి, మండల నాయకులతో కలసి ఫించన్లను పంపిణీ చేశారు. అనంతరం తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొనడం జరిగింది. అనంతరం ఈడిగపల్లె కు త్రాగునీటికి ప్రజలు తహతహలాడుతున్నారని తెలుపగా అందుకు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి స్పందిస్తూ తన పొలంలోని బోరు నీటిని ఆ పల్లెకు ఇచ్చి నీటి సమస్య లేకుండా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి, ఈఓపీఆర్‌డి రామచంద్రా రెడ్డి, ఆర్‌డబ్ల్యూ జెఈ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నరసింహాస్వామి ఆలయంలో వైభవంగా పూజలు

**మదనపల్లె, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీ అభయలక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో శనిత్రయోదశి సందర్భంగా శ్రావణమాసంలో చివరి శనివారం పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి ఆధ్వర్యంలో స్వామివారిని ఘనంగా ఆలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలోని భక్తాంజనేయస్వామిని వడల అలంకరణతో పూజలు నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని శ్రీవరాల ఆంజినేయస్వామిని మునగకాయల అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాస శనివారం పూజలు ఘనంగా జరిగాయి. పెద్దఎత్తున భక్తులు పాల్గొని పూజలు చేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**మదనపల్లె, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



పేదల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయంగా పని చేసిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం నియోజకవర్గంలోని మున్సిపాలిటితో పాటు రూరల్ మండలం, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లో ఎమ్మెల్యే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్దులు, వికలాంగుల సంక్షేమం కోసం గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.4వేలు పెన్షన్ ఇస్తున్నారన్నారు. దేశంలోనే అత్యధికంగా పెన్షన్‌లు ఇసున్న ప్రభుత్వం టిడిపినే అన్నారు. వృద్ద్యాప్యంలో ఈ పెన్షన్ నగదు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంతే కాకుండా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 1న ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే పెన్షన్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెల్లవారిజామున 5గంటలకే పెన్షన్‌దారుల ఇళ్ళకు వెళ్ళి పెన్షన్‌లు ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానిదే అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ది పనులు చేపట్టేందుకు కూడా ప్రభుత్వం రూ.12కోట్లు మంజూరు చేసిందన్నారు. మున్సిపాలిటి పరిధిలో కూడా పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్దం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, తహశీల్దార్ ఖాజాబీ, ఎంపిడిఓ భానుప్రసాద్, వివిధశాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్‌లో బుద్దిమాంధ్యులకు అన్నదానం

**మదనపల్లె, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



పట్టణ సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో శనివారం వృద్దులు, బుద్దిమాంద్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోళ్ళబైలు మాజీ సర్పంచ్ నారాయణస్వామిరెడ్డి కుమారుడు వికాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వెలుగుస్కూల్‌లో కేక్ కట్ చేసి వృద్దులకు, చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కుమారిని పుట్టినరోజు వేడుకలు వెలుగు సంస్థలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు స్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## గెవితిమ్మరాయ స్వామి ఆలయంలో శ్రావణమాసం పూజలు

**రామసముద్రం, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



మండలంలోని దిన్నిపల్లె సమీపంలో వెలసిన మహావిష్ణువు అవతార గెవితిమ్మరాయస్వామి ఆలయంలో శ్రావణమాసం పూజలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్బంగా నాల్గవ శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామి దర్శనానికి ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ ఆలయ కమిటీ ఛైర్మెన్ రఘుపతిరెడ్డి, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. స్వామిదర్శనం చేసుకొని తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. ఆవని విజయ్‌కుమార్‌రాజు మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడు చేతులు మీదుగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## ఎమ్మెల్యేచే పించన్లు పంపిణీ

**రామసముద్రం, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



మండలంలో ఇంటింటా పండగ వాతావరణంలా ఎమ్మెల్యే షాజహాన్‌బాషాచే పించన్లు పంపిణీ చేపట్టారు. ఉదయం 6గంటలకే అవ్వాతాతల, వికలాంగుల ఫించన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒకే నెలలో రెండు పర్యాయాలు పంపిణి చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు విజయకుమార్‌గౌడు, కొండూరు నారాయణ, రైడ్డప్ప, రామాంజులు జావెద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ది సాధించాలి

**కురబలకోట, ఆగస్టు 31 ప్రభాతవార్త :**




మహిళలు ఆర్థికాభివృద్ది చెందాలని ఎంపిడిఓ హరనారాయణ అన్నారు. శనివారం స్త్రీశక్తి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ది కోసం ప్రభుత్వం వివిధ రకాల రుణాలను మంజూరు చేస్తోందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఈ సభలో పలు అజెండాలను చర్చించి ఆమోదించారు. గత ఏడాదికి సంబంధిచి వార్షిక నివేధికలను 2023-24 వార్షిక ఆర్థిక నివేధిక ఆడిట్‌ను ఆమోదించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టే ప్రణాలికలను గురించి చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గ పదాధికారుల ఎన్నికను నిర్వహించడం జరిగింది. గత 2023-24 మండల సమాఖ్య ఆదాయం రూ.402798లు రాగా డెయిరీ నుంచి రూ.54,125లు వచ్చిందన్నారు. మండల నిఖర ఆదాయం రూ.2,13,36115లు ఏపిఎం నీరజ తెలిపారు. మండలంలో 30గ్రామ సంఘాల పదాదికారులు పాల్గొని కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షురాలిగా సుకన్య, ఉపాధ్యక్షులుగా భూదేవి, కార్యదర్శిగా ఇంద్రజ, ఉపకార్యదర్శిగా రమణమ్మ, కోశాధికారిగా వాణిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పెన్షన్‌దారుల్లో అనందోత్సవం

**కురబలకోట, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



కూటమి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలతో పెన్షన్‌దారుల్లో ఆనందోత్సవం నింపిందని టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రుద్రా బాలక్రిష్ణ, చామంచి రెడ్డప్పలు అన్నారు. శనివారం వనంరెడ్డిగారిపల్లె పంచాయితీ పరిధిలోని ఆర్‌సి కురవపల్లెలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కరోజు ముందుగా పించన్లు పంపిణీ చేయడం వల్ల ఆటు సెలవు దినం కావడంతో ఉద్యోగులకు ఇటు పెన్షన్‌దారులకు ఎంతో వెసులుబాటు కలిగినట్లు అయ్యిందన్నారు. మండలంలో తొలిరోజున దాదాపుగా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం పూర్తి అయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, హర్షవర్ధన్, మల్లికార్జునాయుడు, గంగాధర్, చలపతి, రవీంద్రబాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## పండగ వాతావరణంలో ఎన్‌టిఆర్ పింఛన్లు పంపిణీ

**నిమ్మనపల్లె, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



మండలంలోని గ్రామాల్లో పండగ వాతావరణంలో ఎన్‌టిఆర్ ఫించన్లు పంపిణీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అధ్యక్షతన జరిగాయి. మండలంలోని ప్రతి గ్రామంలోనూ టిడిపి కార్యకర్తలు, గ్రామీణులు ఆయనకు బ్రహ్మారథం పట్టారు. వివిధ రకాల వాయిద్యాల నడుమ ఆయనకు స్వాగతం పలకడం, బాణసంచాపేల్చడం జరిగింది. మండలంలోని కొండయ్యగారిపల్లె, నిమ్మనపల్లె, అగ్రహారం, సామకోటివారిపల్లె, వెంగంవారిపల్లె, తవళం గ్రామ పంచాయితీ కేంద్రాల్లో ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షులు రాజన్న, పార్టీ అధ్యక్షులు రమణ, ఉపాధ్యక్షులు జయరామ్, మాజీ ఎంపిపిలు రెడ్డప్పరెడ్డి, రామక్రిష్ణ, పారిజాత మల్లికార్జున, సర్పంచ్‌లు రెడ్డప్ప, మల్లప్ప, మాజీ సర్పంచ్‌లు రమణ, రఫి, నాయకులు ఆర్‌జె.వెంకటేష్ శ్రీనివాసులురెడ్డి, దేవేంద్రరెడ్డి, ఓబుల్‌రెడ్డి పుంగనూరు రెడ్డప్ప, ఆసుపత్రి మాజీ ఛైర్మెన్ శ్రీపతి, నరేంద్ర, మైనార్టీ నాయకులు షఫి, ఖాసీం, రెడ్డప్పరెడ్డి, విజయ, చినబాబు, సహదేవ, సోమశేఖర్, జయ, చెంద్రాయుడు, ఎంపిడిఓ రమేష్, విద్యుత్‌శాఖ ఏఈ వసంతరెడ్డి, ఏపిఎం రజనీకుమారి, ఏపిఓ రమేష్, జనసేన మండల ఉపాధ్యక్షులు చంద్రా, బారీ సంఖ్యలో టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు విధిగా తన బాధ్యతలు తెలిసి ఉండాలి

**వీరబల్లి, ఆగష్టు 31, ప్రభాతవవార్త :**



మండలంలోని ప్రతి పౌరుడు తన బాధ్యతలు సరిగా నిర్వహిస్తూ అటు సమాజానికి, ఇటు తన కుటుంబానికి సహాయ పడాలని తాహశీల్దార్ శ్రావణి తెలిపారు. శనివారం ఆమె తన సిబ్బందితో కలసి మండలంలోని వీరబల్లి పంచాయితీ, బొంగావాండ్లపల్లె హరిజనవాడలో పౌరహక్కుల గురించి వివరించారు. ముఖ్యంగా యువత నేటి సమాజంలో తన బాధ్యతలు తెలిసి నడుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు తమకు త్రాగునీరు, రోడ్డు, స్మశాన వాటిక లేవని తెలిపారు. పాలకులు మారినా, తమను ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. మరీ ముఖ్యంగా తమ గ్రామానికి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మంచి క్రిందనే రైతు పొలంలో ప్రభుత్వ ఖర్చుతో బోరు వేశారని, కానీ ఆ బోరులో నీల్లు పడ్డా సదరు ఆ భూ యజమాని తమ పొలంలోని బోరునుండి నీరు ఇచ్చేందుకు ఒప్పుకోక పోగా ఎవరైనా అక్కడికి వెళ్లి అదే మాట అంటే గొడవలకు వస్తున్నాడని వాపోయారు. క్షుణ్ణంగా విన్న తాహశీల్దార్ శ్రావణి ఆ రైతుతో మాట్లాడి న్యాయం చేస్తానని తెలిపారు. వాల్టా చట్టం ప్రకారం ఎవరి భూమిలో నైనా 50 అడుగులకు పై బడి నీరు పడితే ఆ నీరును ప్రజలకు ఇచ్చేందుకు సదరు ఎవరైనా నిరాకరిస్తే అతని మీద చర్యలు తీసుకునే విధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంమలో ఆర్ఐ గోపీ, పోలలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆగని పెన్షన్లు పంపిణీ

**యర్రగుంట్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



దేశంలో తొలిసారిగా ఒక రోజు ముందే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాన్‌ల ఎన్డీఏ ప్రభుత్వం ఒకరోజు ముందే పెన్షన్ పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం హర్శించదగ్గ విషయమని జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ సతీమణి ఈశ్వరి కొనిఆడారు. శనివారం తెల్లవారుజామున నుండి జోరు వర్షంలో కూడ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపినీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఒకటో తేది ఆదివారం సెలవు దినం కావడంతో అధిష్ఠానం ఆదేశాలతో ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ చేసే కార్యక్రమం జరిగిందన్నారు.

## ఆర్టీసి బస్సు ఢీ-ఒకరికి గాయాలు

**యర్రగుంట్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



పట్టణ పరిధిలోని కడప రోడ్డులో ఆర్టీసి బస్సు ఢీ కొని జయశంకర్ రెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతను భారతీ సిమెంట్ కర్మాగారంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. డ్యూటికి వెల్లి ఇంటికి తిరిగి వస్తుండగా కడప రోడ్డులోని కిరణ్ బార్ సమీప నుంచి నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా వెనుకవైపు నుంచి అతి వేగంగా ఆర్టీసి బస్సు వచ్చి ఢీ కొంది. ఈ ప్రమాదంలో జయశంకర్ రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహానంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం

**యర్రగుంట్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

పట్టణంలోని శ్రీరాముల పేట ప్రాథమిక పాఠశాల నందు యర్రగుంట్ల జర్నలిస్ట్ యూనియన్, మల్లు ఫౌండేషన్, మన ఊరికోసం టీం వారి సహకారంతో ఆదివారం నాడు వారితో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనదని, గుండె సంబంధించిన ఈసీజి, 2డీఈకో మరియు షుగర్, బీపి చెక్అప్, స్త్రీ వ్యాధుల సంబంధించిన అన్ని రకాలైన వ్యాధులకు సంబంధించి ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1:00వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుండెకు సంబంధించిన డాక్టర్ నవీద్ ఆహ్మద్, జనరల్ మెడిసిన్ సంబంధమైన డాక్టర్ త్రిసూల్ రెడ్డి, గైనకాలజి డాక్టర్ భావణ పరిశీలిస్తారని, లతా పాలి నర్సింగ్ హోమ్ వారి కంటి నిపుణులు అయిన డాక్టర్ హరీష్ రెడ్డి చేత కంటి, శస్త్ర చికిత్సలు, పరీక్షలు నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని పట్టణ, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు వినయోగించుకోవాలని యర్రగుంట్ల జర్నలిస్ట్ యూనియన్, మల్లు ఫౌండేషన్, మన ఊరికోసం టీం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గౌరవాధ్యక్షులు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**ముద్దనూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



ముద్దనూరు-జమ్మలమడుగు ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టుకు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. వివరాళ్లోకి వెలితే ముద్దనూరు ఎస్సీ కాలనీకి చెందిన విద్యుత్ శాఖలో పనిచేస్తున్న బాయిదిన్నె వెంకటరమణ శనివారం నాడు జమ్మలమడుగు సొంత పని నిమిత్తం వెల్లి తిరిగి వస్తుండగా ముద్దనూరు ఘాట్ రోడ్డులో ఆవు దూడ అడ్డం రావడంతో ఒక్కసారిగా అదుపుతప్పి తలకు మరియు కాలు భాగాన రక్తగాయమైంది. వెంటనే స్థానికులు ముద్దనూరు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకొని 108 వాహణంలో జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పేదల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం-మునిశేఖర్ రెడ్డి

**చాపాడు, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



పేదల సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యపడుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ జిల్లా అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పెన్షన్ దారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సెప్టెంబర్ నెలలో ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని ఆగస్టు 31వ తేదినే ఇవ్వడం హర్శించదగ్గ విశయం అన్నారు. ఇందుకు కారణం ఒకటవ తేది ఆదివారం కావడంతో పింఛన్ దారులు ఇబ్బంది పడకూడదనే మంచి ఉద్దేశమే అన్నారు. ముఖ్యమంత్రి ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమాన్ని అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా పరిపాలన కొనసాగించలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పెంచడమే కాకుండా ప్రభుత్వ అధికారులు ఇంటి దగ్గరికే వచ్చి పింఛన్ ఇవ్వడం శుభపరిణామం అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**దువ్వూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కడప-కర్నూల్ జాతీయ రహదారిపై పెద్ద జొన్నవరం మెట్ట సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సందలమ్మ గారి సిద్దిఖ్(25) అనే యువకుడు మృతి చెందాడు. అలాగే మహమ్మద్ లోఫిద్‌కు గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా చాగలమర్రికు చెందిన సిద్దిఖ్, మహమ్మద్ లోఫిద్ ఇద్దరు చాగలమర్రిలోని బంగారు దుకాణంలో పనిచేస్తుంటారు. శుక్రవారం సాయంత్రం ప్రొద్దుటూరుకు పనిమీద వెల్లి పని ముగించుకొని రాత్రికి బయలుదేరారు. రాత్రి సుమారు 11గంటల సమయంలో వర్షం కురుస్తుండగా వీరు మోటార్ సైకిల్ పై ప్రయాణించారు. వీరిరువురు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ ముందుగా వెళుతున్న వాహణాన్ని ఢీ కొన్నారు. వాహణాన్ని ఢీ కొన్న సమయంలో వీరిరువురు యువకులు వర్షం పడకుండా గొడుగును ఉపయోగించారు. గొడుగు ముందుకు రావడంతో ముందుగా వస్తున్న వాహణం కనపడకపోవడంతో ఆ వాహణాన్ని ఢీ కొన్నారు. దీంతో సిద్దిఖ్ అనే యువకుడు అక్కడికక్కడే మరణించారు. లోఫిద్‌కు గాయాలు అయ్యాయి. ఇతన్ని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికు తరలించారు. సిద్దిక్ మృతదేహాన్ని ప్రొద్దుటూరులో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు.

## బాల్య వివాహం చేసినందుకు ఏడు మంది అరెస్టు

**గాలివీడు, ఆగస్టు 31(ప్రభాతవార్త):**

బాల్యవివాహం చేసినందుకు ఏడు మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వివరాలలోకి వెళితే.. మండలంలోని చీమలచెరువుపల్లి గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన మైనర్ బాలికను తమ తల్లిదండ్రులు, బంధువులు వివాహం కుదిర్చి 22.08.2024వ తేదీన వివాహం చేశారన్నారు. ఈ విషయమై గాలివీడు మండల ఐసీఎస్‌డీఎస్ సూపర్‌వైజర్ పిర్యాదు మేరకు బాల్యవివాహ నేరం చట్టం కింద కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కేసు నందు పెళ్లి కుమారుడితో పాటు పెళ్లికి సహకరించిన తల్లిదండ్రులు, బంధువులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా మైనర్ బాలికలకు వివాహం చేసిన వారికి సహకరించినా వారిపైన చట్టపరపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గండిమడుగు ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

**గాలివీడు, ఆగస్టు 31(ప్రభాతవార్త):**



భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న పుణ్యక్షేత్రం గండిమడుగు శ్రీ ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం తమ అదృష్ట భాగ్యమని భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్లమెంట్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాపాఘ్ని నదీతీరాన వెలసిన గండిమడుగు శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఆయన స్థానిక కూటమి పార్టీ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఉమామహేశ్వరస్వామి ఈ ప్రాంతంలో వెలసి నిత్య పూజలు అందుకుంటున్న శుభవేళ ఈ ప్రాంతంతో పాటు లోకమంతా సస్యశ్యామలంగా విరాజిల్లేలా స్వామి వారు కృప ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి స్వామి వారి దర్శనానికి వందలాదిగా తరలివస్తున్న భక్తులను చూస్తుంటే కనువిందుగా ఉందని స్వామి వారి నిజరూపం తెలుస్తుందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు కసిరెడ్డి వెంకటశివారెడ్డి, సాయిలోకేష్ వీరాభిమాని రాజన్న, మోటకట్ల గోపాల్‌రెడ్డి, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ ఘనత చంద్రబాబుదే

**గాలివీడు, ఆగస్టు 31(ప్రభాతవార్త):**



సకాలంలో నెల పూర్తి కాక ముందే సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని నియోజకవర్గ టీడీపీ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన మొదటి నెలలోనే పె ంచిన పింఛన్లను అందజేయడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే క్రమం తప్పకుండా 1వ తేదీనే సామాజిక పింఛన్లను అందజేయడం జరిగిందని కానీ సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం రావడంతో ఒక్కరోజు ముందుగానే ఆగస్టు 31వ తేదీన పింఛన్లను పంపిణీ చేసిన విధానం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. మండల వ్యాప్తంగా 98 శాతం పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పింఛన్ల పంపిణీలు ఆయా గ్రామ పంచాయతీలలో అధికారులతో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బిసిఆర్ ఫించన్ల చేయుత

**పెనగలూరు, ఆగస్టు 31, ప్రభాతవవార్త :**



మండలంలోని వితంతు అయి ప్రభుత్వం నుండి ఇంకా ఫించన్లు రాని వారికి జూన్ మాసంలో మజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కరికి రూ.1000ల చొప్పున మండలంలో ఉన్న అన్ని గిరిజన పల్లెలకు శనివవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ మండల టిడిపి నాయకుడు అయిన తాటిబోయిన ధనయ్య, కోలా మురళి, షేక్ హబీబ్, ఈరి భాస్కర్, షేక్ షామీర్ భాషా, కాకి శ్రీరాములు చేతుల మీదుగా ఫించన్లు పంపిణీ కార్యక్రమము నిర్వహించారు.

## వాడా వాడలా పింఛన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



వాడ వాడలా వృద్దులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు తెలుగుదేశం నాయకులు గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. 1వ తేదీ ఆదివారం కావడంతో 31వ తేదీ ఉదయాన్నే పింఛన్లు పంపిణీ చేపట్టారు. అనంతరం టీడీపీ నాయకులు మదన్ మోహన్ మాట్లాడుతూ రవాణా క్రీడా యువజన శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం మునుపెన్నడూ లేని విధంగా 1వ తేదీ కంటే ముందే ప్రతీ గ్రామంలో పింఛన్లు పింపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ రెడ్డెయ్య యాదవ్, రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, పెద్ద పల్లి అరిపుల్ల, గురుస్వామి వెంకటేశ్వర్లు యాదవ్, సహదేవ, వేణు, కుర్రా సునీల్, ఆదిమూలం రెడ్డిశేఖర్, చలపతి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి తల్లీ పేరు మీద చెట్టు నాటి రేపటి భవిష్యత్‌ను కాపాడండి

**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



ప్రతీ తల్లి పేరు మీద చెట్టు నాటి రేపటి భవిష్యత్తు ను కాపాడాలని సీడీపీవో పద్మావత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఇసిడిఎస్ కార్యాలయం ఆవరణలో శనివారం ఇసీడీఎస్ సిబ్బందితో కలిసి ఆమె చెట్లను నాటారు. అనంతరం సీడీపీవో పద్మావతి మాట్లాడుతూ ప్రస్తుతం పర్యావరణం మొత్తం కాలుష్యంతో నిండిపోయిందని, ఇలాగే ఉంటే భవిష్యత్ తరం చాలా అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని, కాబట్టి కాలుష్యాన్ని నివారించడానికి, పర్యావర్ణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతీ తల్లి బాధ్యతగా చెట్లను నాటాలన్నారు. పిల్లలకు చిన్నపట్టి నుంచే చెట్ల ప్రాముఖ్యతను వివరించి, వారికి చెట్ల పెంపకంపై ఉన్న భాధ్యతను వివరించాలన్నారు. చెట్లను విరివిగా పెంచడం వల్ల వర్షాలు సకాలంలో కురవడంతో పాటూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ తులసమ్మ, బి.పి.ఎల్. లత, ఇసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

**వీరబల్లి, ఆగష్టు 31, ప్రభాతవవార్త :**



మండలంలోని మట్లి గ్రామ పంచాయితీ నందు మాండవ్య నది ఒడ్డున వెలసిన శ్రీ కోదండ రామస్వామి ఆలయం నందు నాలుగో శ్రావణ శనివారం కావడంతో భక్తులు పోటెత్తారు. ఆలయ ధర్మకర్త పురుషోత్తమ నాయుడు, ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు, భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. అభిషేకాలు, చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఎస్ఎంసీ ఎన్నికల్లో పట్టుకోల్పోయిన టీడిపి

**పెద్దమండ్యం ఆగస్టు 31 ప్రభాతవారక్త**

పెద్దమండ్యం మండలంలో ఎస్ఎంసీఎన్నికల్లో మండలటీడీపి నాయకులు పట్టు కోల్పోడంతో శనివారం జరిగిన మోడల్ స్కూల్‌లో చేర్మెన్ పదవిని వైసీపికిచెందిన జిఅమర్నద్ ఎన్నికయ్యారు. అధికారంలో ఉన్నా చెర్మెన్ పదవిని దక్కించుకోక పోవడం టీడిపికి సరైననాయకులు లేకపోవడం. పార్టీలో గ్రూపులుగా విడిపోయి అసమ్మతితో ఒకరికొకరు దూషించుకోవడం సమన్వయం ఐకమత్యం లేకపోవడంతో పార్టీ పరువుతో పాటి పదవులుకోల్పోడం జరుగుతుంది. దీంతో పార్టీమనుగడ ప్రశ్నార్థకంగా మారేపరిస్థితులు స్పష్టంగా కనపడుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు టీడీపికే చేర్మెన్‌పదవి దక్కించుకోవాలని పలుదఫాలు ఎన్నికవాయిదా పడ్డా చివరికి వైసీపి నాయకులు కైవసం చేసుకోవడం టీడిపి నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. దీనికి కారణం అసమ్మతివర్గం నాయకులు వైసీపికి అనుకూలం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే చాలాచోట్ల ఈఎన్నికల్లో వైసీపిదే హవాకొనసాగడం విశేషం.

## అట్టహాసంగా ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ

**పెద్దమండ్యం ఆగస్టు 31 ప్రభాతవార్త**



శనివారం పెంక్షన్ల పంపిణీలో సచివాలయ ఉద్యోగులతో పాట కూటమి నేతలు అట్టహాసంగా పాల్గొని లబ్దిదారులకు పెంక్షన్లను అందచేశారు. ఒకరోజు ముందే పెంక్షన్లు పంపిణీ చేయడంతో సంతోషం లబ్దిదారుల్లో కనపడిందని కూటమినాయకులు గంగాధర, మహేశ్వర, అష్రాప్, నాగూరి పెద్దరెడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు. సుమారు 98శాతం పంపిణీ పూర్తి చేసినట్లు సచివాలయం సిబ్బంది పేర్కొన్నారు. మిగిలిన వారికి 2వతేదీన అందచేయడం జరుగుతుందన్నారు.

## అనుమతులు తప్పనిసరి-డీఎస్పీ

**యర్రగుంట్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో గల ఫ్యాక్షన్ డైనమిక్స్ జాతర మరియు పండగల దృష్ట్యా శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని జమ్మలమడుగు ఇన్చార్జి డీఎస్పీ భక్తవత్సలం శనివారం నాడు తెలిపారు. ఊరేగింపులు చేపట్టాలనుకునే ఏ వ్యక్తి అయినా లేదా వ్యక్తుల వర్గమైన, ర్యాలీలు లేదా బహిరంగ సభలు నిర్వహించడం, ఫైర్ క్రాకర్స్‌తో సహా అగ్ని ప్రమాదకరమైన పదార్థాల వాడకం అందుకు అనుగుణంగా 24గంటల ముందే తెలిపి తప్పనిసరిగా డీఎస్పీ అనుమతి తీసుకోవాలని వారు తెలిపారు.

## ముగ్గురు జూదర్లు అరెస్టు రూ.31వేలు నగదు స్వాధీనం

రాజుపాళెం,ఆగష్టు31,ప్రభాతవార్త.



మండల పరిధిలోని టంగుటూరు గ్రామపరిసరాలలో శనివారం జూదం ఆడుతున్న ముగ్గురు జూదర్లను యస్ఐ కత్తి వెంకటరమణ అరెస్టు చేసి వారి వద్దనుండి రూ.31820లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. యస్ఐ తన సిబ్బందితో కలిసి జూదం ఆడుతున్న స్థావరం పైదాడి చేసి అర్కటవేములకు చెందిన కోటా వెంకటసుబ్బారెడ్డి మరో ఇద్దరిని అరెస్టు చేశారు. ఈకార్యక్రమంలో పోలీసులు సుదాకర్,క్రాంతి,మహేష్‌లు పాల్గొన్నారు.

## కుమారుడితో మహిళ అదృశ్యం కేసునమోదు



రాజుపాళెం,ఆగష్టు31,ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెలవలి గ్రామానికి చెందిన 31 సంవత్సరాల వయస్సుగల నబీసాగారి నసిరీన్ అనే మహిళ తన 2సంవత్సరాల కుమారుడితో అదృశ్యం అయినట్లు అత్త మహబూబి ఇచ్చిన ఫిర్యాదుతో ఏయస్ఐ సిద్దయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలలోకి వెళ్లితే కుమారుడితో కలిసి అదృశ్యం అయిన మహిళ రెండు రోజుల క్రితం ప్రొద్దుటూరుకు వెళ్ళుతున్నట్లు చెప్పివెళ్ళి తిరిగి రాకపోవటంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## గుడ్లవల్లేరు కళాశాల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

బద్వేలు అర్బన్, ఆగస్టు 31 (ప్రభాతవార్త):



గుడ్లవల్లేరు ఇంగజనీరింగ్ కళాశాల ఘటనపై సమగ్ర విచారణ జరిపి అందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ, ఐద్వా మహిళా సంఘాలు డిమాండ్ చేశారు. కళాశాల విద్యార్థినిల వాష్‌రూములో రహస్య సీసీ కెమెరాలు పెట్టినటువంటి దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ పట్టణ కో కన్వీనర్ నాగలక్ష్మి, ఫాతిమా, ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు గంపా అనంతమ్మ, మోక్షమ్మలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ చదవు, సంస్కారం నేర్పాల్సిన విద్యాసంస్థలు పిల్లలకు ఏం నేర్పుతున్నాయో అన్న ఆలోచనలో పడేసిందన్నారు. ఉన్నత చదువులకై ఆడపిల్లలను కళాశాలలకు పంపాలన్నా భయపడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే ఉన్నతస్థాయి కమిటి వేయాలని, నిందితులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని లేనిపక్షంలో డీవైఎఫ్ఐ, ఐద్వా మహిళా సంఘాల ఆధ్వర్యంలో అన్ని సంఘాలను కలుపుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ నాయకులు నాగేశ్వరి, రాజేశ్వరి, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు కైరున్‌బి, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు ఉమ్మడి ప్రభుత్వం అండ

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వేకోడూరు,ఆగష్టు 31,ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ లో నిరాశ్రయులకు ఉమ్మడి ప్రభుత్వం ఎంతో అండగా నిలిచిందని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. శనివారం రైల్వేకోడూరు మండలంలో కొత్త బజారు, ఉంగరాల నగర్ లో ఆయన ముందస్తు పెన్షన్ల లను నిరాశ్రాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో అంచెల అంచలుగా ప్రజలకు అందజేస్తున్నదని ఆయన అన్నారు. గతంలో కేవలం ఒట్టుటి బూటకపు మాటలతో కాలయాపన చేశారని ప్రస్తుత ప్రభుత్వం అన్నిటికీ దీటుగా చెప్పిన మాటకు కట్టుబడి ప్రజలకు పథకాలను అందజేస్తున్నదని ఆయన అన్నారు. తమ నాయకులు టిడిపి ఇంచార్జ్ రూపనంద రెడ్డి ఆశీస్సులతో రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఐదు మండలాలలో ఇప్పటికే ప్రజల అవసరాలను తీరుస్తున్నామని అన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం చెప్పింది ఒకటైతే చేసేది మరొకటిని ఆయన విమిర్శించారు. పూర్తిస్థాయిలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఉమ్మడి ప్రభుత్వం విజయవంతంగా పథకాలు అందజేయడంలో సఫలీకృతం అయ్యిందని అన్నారు. ఓబులవారిపల్లె, చిట్వేలి, కోడూరు, పెనుగలూరు మండలాలలో ప్రజా సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని ముఖ్యంగా ప్రజల అవసరాలు తీర్చడంలో ముక్క రూపానంద రెడ్డి నిజాయితీగా పనిచేస్తున్నారని అన్నారు, గతంలో పిలిస్తే పలికే వారే లేరని ప్రస్తుతం సెల్ ఫోన్ల ద్వారా సమాచారం పోతే ముక్క కుటుంబం స్పందించి మేలు చేస్తున్నదని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పరపు అరవింద్, ఉంగరాల బ్రదర్స్. నార్జాల హేమ్ రాజ్, అరవ చిన్న, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



పీలేరు, ఆగస్టు 31 ప్రభాతవార్తః

ఎస్సీ, ఎస్టీ ప్రజలకు వారికి ఉన్న చట్టాలపై అవగాహన కల్పించడం కోసమే సివిల్‌రైట్స్‌డే ప్రతి నెల నిర్వహిస్తున్నామని తహశీల్దారు భీమేశ్వరరావు తెలిపారు. శనివారం మండలంలోని వేపులబైలు పంచాయతీ రెడ్డివారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో తహశీల్దారు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ ప్రజలతో పాటు గ్రామంలోని ఇతర వర్గాల ప్రజలతో సమావేశమై సివిల్‌రైట్స్‌డే ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఈసందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసు మేరకు ప్రతినెల చివరి తేదీన సివిల్‌రైట్స్‌డే నిర్వహించి ఎస్సీ, ఎస్టీ ప్రజలకుచట్టాలపై అవగాహన కల్పించి వారి మధ్య ఉన్న అసమానతలను వివక్షతను తొలగించాలన్న ఉద్దేశ్యంతో ఈసమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని ఎస్సీ, ఎస్టీ ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే ఎంతటివారైనా చర్యలుతప్పవన్నారు. అనంతరం బాస్ జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ రెడ్డివారిపల్లె రాములవారి గుడిలోకి ఎస్సీలను రానివ్వకుండా అగ్రవర్ణాల వారు అడ్డుకుంటున్నారని ఎస్సీ ప్రజలకు ఆలయ ప్రవేశం కల్పించాలని అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా మహిళలకు రావలసిన రుణాలు మంజూరు విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో మంజూరు అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో వెలుగు ఏపీఎం లక్ష్మణరెడ్డి, ఏఎస్ఐ హేమసుందర్, ఇరిగేషన్ ఏఈ యతిరాజులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ చాణిక్య జూనియర్ అసిస్టెంటు రెడ్డెప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వర్షం రాకతో రైతుల్లో ఆనందం

రాజుపాళెం,ఆగష్టు31,ప్రభాతవార్త.

మండల వ్యాప్తంగా రెండురోజులుగా కురుస్తున్న వర్షాంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రబీసీజన్ మొదలౌతున్న సమయంలో మంచి వర్షం కురువంతో మినుము, జొన్న పంటల సాగుకు మంచి అదునని చెప్పవచ్చు, దీంతో పాటు సాగుచేసిన పంటలు ప్రత్తి, కంది, వరి పంటలకు వర్షం మంచిదని అంటున్నారు. రైతుల్లో పోలాలకు ఎరువులు ఇత్తినవారు విత్తనాలకు పరుగుపెడుతుంటే, మిగిలిన రైతులు ఎరువులు, విత్తనాలు కొరకు దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. ఏదేమైనా వర్షంతో రైతన్నలో సంతోషం కనపడుతున్నది. గత ఏడాది అరకొరగా పండిన పంటలతో నష్టాలు కష్టాలు చవిచూసిన రైతు ఈసరైనా మంచి పంటలను దక్కించుకోవాలని ఆశిస్తున్నారు. మండలంలో శుక్రవారం కురిసిన వర్షంతో వర్షపాతం37 మిల్లీమీటర్లు నమోదు అయినది. శుక్రవారం మద్యాహ్నం నుండి రాత్రి వరకు మంచి వర్షం కురువగా తరువాత ఎడతెరిపి లేకుండి చిన్నపాటి వర్షం ఇప్పటికి కురుస్తూనే ఉన్నది.

## రెండు ఎకరాలలో వృక్షజాతి పంటలు



మైదుకూరు రూరల్,ఆగష్టు 31,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంటలో శుక్రవారం జరిగిన వనం మనం వన మహోత్సవా కార్యక్రమం నిర్వహణలో భాగంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో కె వి కె ఒనిపెంట రైతు వసతి గృహ సముదాయంలో రెండు ఎకరాలలో వృక్షజాతికి సంబంధించిన మొక్కలను నాటడం జరిగింది. కానుగ, వేప, రావి, నేరుడు, నెమలి నారు మొదలగు మొక్కలను డాక్టర్ ఎం. బాలకృష్ణ, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి, కె. జుబేదా, ఏపిడి, డిడబ్ల్యు ఎంఏ, వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం. జి. ఎన్. ఆర్. ఈ. జి. ఎస్, నిధులతో, జిల్లా నీటి యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. పచ్చదనం పెంపొందించడానికి మరియు నిరుపయోగంగా ఉన్న నేలను వినియోగించుకోవడానికి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కెవికె ఒనిపెంట లోని శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీ విద్యారాణి, శాస్త్రవేత్త విస్తరణ విభాగం, డాక్టర్ బి. ఎన్. కాంతి శ్రీ శాస్త్రవేత్త గృహ విజ్ఞానం, డాక్టర్ ఎన్. ఫిరోజ్ హుస్సేన్, శాస్త్రవేత్త ఉద్యాన విభాగం, డి. డబ్ల్యు . ఎం. ఏ. ఏ. పి. ఓ, ఎం. రామచంద్రారెడ్డి, ఎన్. ప్రతాప్, వై. విశ్వనాథ రెడ్డి, జి. వెంకటేశ్వర రెడ్డి, సూపర్వైజర్, ఎం రమేష్, పి. వెంకట చలపతి, ఎం. కొండారెడ్డి, మరియు రైతులు రైతు సోదరమణులు ఈ కార్యక్రమంలో పాల్గొని పనిచేశారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనసరి

లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 31,ప్రభాతవార్త:



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పని సరిగా ఉంటుందని నెల్లూరు జిల్లా బ్రేక్ ఇన్స్పెక్టర్ బాలమురళి కృష్ణ, సిడిపిఓ. పద్మావతి పేర్కొన్నారు. ఐసిడిఎస్ గ్రేడ్ వన్సూపర్వైజరు ఎలంరూరి హైమవాతి పదవీ విరమణ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రేక్ ఇన్స్పెక్టర్ బాలమురళికృష్ణ ముఖ్యలథిధిగా హాజరై హైమావతమ్మని ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లెలో జన్మించి విద్యాభ్యాసం పూర్తిచేసి అక్కడే ఐసిడిఎస్లో ఉద్యోగం పొంది తన తల్లి అయాగా, హైమావతి అంగన్వాడి వర్కర్గా పనిచేస్తూ కామన్ ఎ పరిక్షల్లో గ్రేడ్ వన్ సూపర్వైజర్గా లక్కిరెడ్డిపల్లెలో కొనసాగి ఇక్కడే పదవీ విరమణ పొందడం చాలా గొప్ప విషయమని ఆయ చాగలగుట్టపల్లెలో తల్లికూతుర్లు బి ఒకే సెంటర్లో పనిచేశారని ఆయన అన్నారు సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ హైమావతి ఐసిడిఎస్ ప్రాజెక్టులో 42 సంవత్సరాలు సేవలు అందించిందని ఆమె కొనియాడారు. తమ బిడ్డలను ఉన్నత చదువులు చదివించి గొప్ప ప్రయోజకులను చేసిందన్నారు. ఎంఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హైమావతి చిన్నతనంలో చాల కష్టాలు పడి పిల్లలను గొప్ప చదువులు చదివించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటి వైఎస్ ఆర్మేన్విజయ భాస్కర్, దేవదాసు, రాజేంద్రప్రసాదు జడ్పి బాలికల హెచ్ఎం రమణమ్మ, డాక్టర్ భరత్కుమార్. అంగన్వాడి సూపర్వైజర్ సుజాతమ్మ దాద్పో, అరుణకుమారిసోనిపద్మరాణి, ఐసిడిఎస్ సిబ్బంది కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం అమలు ఎప్పుడు?



వేంపల్లె, ఆగస్టు 31, ప్రభాతవార్త ః

గత ఎన్నికల్లో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చేందుకు అన్నదాత సుఖీభవ పథకం ప్రధాన కారణమని, ఈ పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారని సీఎం చంద్రబాబునాయుడును ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి ప్రశ్నించారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థికసాయం అందిస్తామని హామీఇచ్చారన్నారు. కానీ ఇంతవరకు రూ.20 కూడా ఆర్థికసాయం చేయలేదన్నారు. రైతులు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే రైతులకు, కౌలురైతులకు సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జగన్ కోసం జనం నీరాజనాలు

### – మాచనూరు కుటుంబానికి పరామర్శ – పులివెందులకు చేరుకున్న జగన్

పులివెందుల, ఆగస్టు 31, ప్రభాతవార్త ః



వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం జనం నీరాజనాలు పలికారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడప జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా శనివారం మధ్యాహ్నం బెంగళూరు నుండి కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనా థరెడ్డి, మేయర్ సురేష్‌బాబు, తదితరులు వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డుమార్గాన పెండ్లిమర్రి మండలం గొందిపల్లె గ్రామానికి చేరుకుని వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనరు మాచనూరు చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో ఉన్న మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ చంద్రహాసరెడ్డి కుమార్తెకు ఇటీవల వివాహం జరగడంతో నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం రోడ్డుమార్గాన వేంపల్లెకు చేరుకోగా ఆంజనేయస్వామి కూడలి నందు వేంపల్లె నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి ప్రజలకు అభివాదం చేస్తూ రోడ్డుమార్గాన బయలుదేరిన వైఎస్ జగన్‌కు వేముల మండలం వేల్పుల గ్రామం వద్ద మండల నాయకులు వేల్పుల రాము తన అనుచరులతో ఘన స్వాగతం పలికారు. వేల్పుల వద్ద ప్రజలతో కాసేపు మమేకమైన జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డుమార్గాన పులివెందులకు చేరుకుని బాకరాపురంలోని తన నివాసంకు చేరుకున్నారు. అయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడపకు చేరుకున్నప్పటి నుండి వర్షం ఒకవైపు పడుతున్నా లెక్కచేయకుండా తమ అభిమాన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం దారి పొడవునా జనం నీరాజనాలు పలుకుతూ ఎదురు చూడడం కొసమెరుపు.

– పులివెందుల ప్రజల్లో కనిపించని ఉత్సాహం ః మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కడప విమానాశ్రయం నుండి దారి పొడవునా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నా సొంత నియోజకవర్గం పులివెందులలో మాత్రం చుక్కెదురు కావడం గమనార్హం. వేముల మండలం వేల్పుల దాటిన తరువాత జగన్‌కు స్వాగతం పలికే నాయకులు కానీ, ప్రజలు కానీ లేకపోవడం చూస్తే పులివెందుల ప్రజలకు ఆయనపై ఉన్న వ్యతిరేకత కళ్లకు అద్దం పట్టినట్లు వ్యక్తం అవుతోంది. జగన్ కోసం దాదాపుగా సాయంత్రం నుండి ఎదురుచూస్తున్న ప్రజానీకం పర్యటన ఆలస్యం కావడంతో వెనుదిరిగి కూడా వెళ్లిపోవడం జరిగింది.

– నేడు పులివెందులలో అందుబాటులో జగన్ ః మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండోరోజు ఆదివారం పులివెందులలోని బాకరాపురం వద్ద ఉన్న సీఎం క్యాంప్ కార్యాలయం నందు ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజల సమస్యలను వింటూ ప్రజలకు ధైర్యాన్ని నింపే కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నారు. మరుసటిరోజు సోమవారం ఇడుపులపాయకు చేరుకుని తన తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన అనంతరం కడప విమానాశ్రయం చేరుకుని తిరిగి బెంగళూరు వెళ్లనున్నారు. దీంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రోజుల పర్యటన ముగియనుంది.

## గ్రామాలను స్వయంశక్తి కేంద్రాలుగా మార్చాలి

తొండూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త ః

గ్రామాలను స్వయంశక్తి కేంద్రాలుగా మార్చేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి జయభరత్‌రెడ్డి, తొండూరు మండల టీడీపీ ఇన్‌ఛార్జి శివమోహన్‌రెడ్డిలు అన్నారు. తొండూరు మండలంలోని తిమ్మాపురంలో శనివారం ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంటును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గ్రామాలలో వీధిదీపాలు, సిమెంటు రహదారుల నిర్మాణం, తదితర కార్యక్రమాలు పకడ్బంధీగా అమలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం పేట టీడీపీ నాయకులు శివయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిస్టు సంక్షేయ సంఘం కార్యవర్గ సభ్యుడిగా సివి సుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



బద్వేల్, ఆగష్టు 31, ప్రభాతవవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫార్మాసిస్టు సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుడుగా సివి సుబ్బారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్ తెలిపారు. శనివారం వారు ప్రకటించిన ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారు. ఇక నుండి ఆయన ఆంధ్రప్రదేశ్ కార్యవర్గ సభ్యుడిగా ఉంటూ ఫార్మాసిస్టుల సంక్షేమానికి పాటుపడాలని వారి ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో కృషి చేయాలన్నారు. ఫార్మాసిస్టు సంఘం రాష్ట్ర వ్యాప్తంగా పటిష్ఠం కావడానికి ప్రతి జిల్లాలో, మండలంలో, మండల కమిటీలు వేయడానికి సంఘంతో పాటు కృషి చేయాలని తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఫార్మసీ చట్టాల అమలుకు రిజిస్టర్ ఫార్మాసిస్టు ల హక్కుల కొరకు పాటు పడాలని వారు ఇచ్చాన ఉత్తర్వులలో తెలిపారు.

## సబ్‌జూనియర్ జట్లు ఎంపిక



వేంపల్లె, ఆగస్టు 31, ప్రభాతవార్త ః

36వ సబ్‌జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ జట్ల ఎంపికలు సెప్టెంబరు 4న నిర్వహిస్తున్నట్లు టెన్నికాయిట్ జిల్లా అధ్యక్షుడు ఎస్. వి. రవికుమార్ వెల్లడించారు. వేంపల్లెలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు 2010 ఏప్రిల్ 1 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఎంపికైన విద్యార్థులు సెప్టెంబరు 14 నుండి 16వరకు శ్రీకాకుళం జిల్లా వజ్రకొత్తూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారన్నారు. ఉదయం 10.00గంటలకు ప్రారంభమయ్యే జట్ల ఎంపిక, ఎంఈవో స్టాలిన్ ఐజాక్, హెచ్ఎం శివమునెమ్మ, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రాజశేఖర్, ఫ్రాన్సిస్ రవికుమార్, జయప్రద ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. మరిన్ని వివరాల కోసం ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజశేఖర్ 9440306203 నంబరును సంప్రదించాలని ఆయన కోరారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మున్సిపాలిటీలో మెరుగైన సేవలందించాలి

### మున్సిపల్ కమిషనర్‌ను కలసిన కూటమి నాయకులు

బద్వేలు అర్బన్, ఆగస్టు 31( ప్రభాతవార్త):

బద్వేలు మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలందించేలా కృషిచేయాలని జనసేన, టీడీపీ, కూటమి నాయకులు లకిడి విజయభాస్కర్, మురళి, నాగరాజుపల్లె మస్తాన్‌బాబు, సునీల్‌కుమార్, చిన్ని సుబ్బారావులతో పాటు పలువురు మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డిని శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందజేసి శాలువాతో సత్కరించి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. అనేక సంవత్సరాలుగా మున్సిపాలిటీలో డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని కొన్నివార్డులలో విద్యుత్ దీపాలు కూడా వెలగడంలేదని కావున మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు.

## శ్రీవారి ఆలయంలో తాగునీటికోసం రూ.4.50 లక్షల విరాళం



బద్వేలు అర్బన్, ఆగస్టు 31( ప్రభాతవార్త):

శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు తరలివస్తున్న భక్తుల దాహర్తి తీర్చేందుకు మినరల్ వాటర్ అందుబాటులో ఉండేలా దాత రామనబోయిన పుల్లయ్య , సతీమణి క్రిష్ణమ్మ, కుమారుడు మురళి సతీమణి సునీత కుటుంబ సభ్యుల సహకారంతో సుమారు రూ.4.50లక్షల విరాళం ప్రకటించారు. ఇందులో భాగంగా శనివారం లక్ష రూపాయల నగదును ఆలయ ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డికి అందజేశారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కూల్ వాటర్ భక్తులకు అందుబాటులో ఉండేలాచూస్తామని ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో రామలింగారెడ్డి, ధర్మకర్త జొన్నలగడ్డ శ్రీధర్, జయరామిరెడ్డితో పాటు పలువురు తెలిపారు. చిన్న గోపవరంకు చెందిన రామనబోయిన మురళి కుటుంబ సభ్యుల సహకారంతో గత మూడు సంవత్సరాలు పైబడి ప్రతినెలా శ్రవణా నక్షత్రం రోజు స్వామివారి కళ్యాణం, మరియు అన్న ప్రసాద కార్యక్రమానికి సహకరించడమే కాకుండా పలు విశేష కార్యక్రమాలలో వారివంతు సహాయం అందించడమేకాకుండా నెల్లూరు రోడ్డులోని ప్రధాన రహదారిలో ఇటీవల నిర్మాణం చేపట్టిన ఆర్చికి రూ.5లక్షలు విరాళం అందజేసి ఆర్చి పక్కన ఆలయానికి వచ్చే భక్తులు, బాటసారుల దాహర్తి తీర్చుటకు మినరల్ కూల్ మరియు మాములు వాటర్ అందేలా నాలుగున్నర లక్షలు అందజేయడం గొప్ప విషయమని వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి కోరుతూ మరికొందరు దాతలు కూడా ఆలయ అభివృద్ధి కి కృషిచేయాలని ఇంతవరకు ఆలయ అభివృద్ధికి సహకరించిన పేరుపేరునా కృతజ్ఞతలు ఉండాలని, వారు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## పింఛన్ల పంపిణీలో రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే రోజు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఈరోజు చారిత్రాత్మక రోజు అని 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి కుతుబుద్దీన్ అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు కూడ పెన్షనర్లకు పెన్షన్ ఒక్కరోజు ముందు ఇచ్చిన దాఖలాలు లేవని, అలాంటిది ఆంధ్రప్రదేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి కుతుబుద్దీన్ తెలిపారు. అవ్వ, తాతల, వితంతువుల, బధిరుల అవసరాలను గమనించిన ముఖ్యమంత్రి 1వ తేదిన ఆదివారం కావడంతో పెన్షన్ దారులకు అందరికి ఒక్కరోజు ముందే పెన్షన్ అందించడంతో చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజని, తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు కూడ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, అందుకే ప్రజలు చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని, చంద్రబాబు నాయుడు పాలనకు ఇది నిదర్శణం అని గాజుల శివజ్యోతి కుతుబుద్దీన్ అన్నారు.

## అభివృద్ధితో పాటు సంక్షేమం అందించడమే టిడిపి లక్ష్యం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజలకు అందించడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ అమృతానగర్ 1,2 కాదర్‌బాద్ పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అయన పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా పెన్షన్ నగదును వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలపునిచ్చారు. సెప్టెంబర్ 1 ఆదివారం కావడంతో ఆగస్టు 31ననే పింఛన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టౌన్ బ్యాంక్ ఛైర్మెన్ బొగ్గుల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.